# 71. (160)

## “ఇల్లు  అత్తరు వాసనతో నిండెను” యోహాను 12:3

పల్లవి: ఆరాధించెద నిను మది పొగడెద నిరతము నిను స్తుతియించెదను
మార్గము నీవే సత్యము నీవే  జీవము నీవే నా ప్రభువా

1. విస్తారంబగు వ్యాపకములలో విడిచితి నీ సహవాసమును
సరిదిద్దితివి నా జీవితము నిను సేవింపగా నేర్పిన ప్రభువా ॥ఆరాధించెద॥

2. నా జీవితమున నీ మాటలను వినుటయే చాలని యెరిగితిని
నా కన్నీటితో నీ పాదములను కడుగుట నేర్పిన ఓ నా ప్రభువా ॥ఆరాధించెద॥

3. వ్యర్ధపరచితిని నా సర్వమును స్వార్ధముతో జీవించితిని
గుర్తించితిని నీ త్యాగమును వినయముతో నీ సన్నిధి చేరి ॥ఆరాధించెద॥

4. నీ రక్తముతో నన్ను కడిగితివి పరిశుద్ధునిగా జేసితివి
నీ రక్షణకై స్తోత్రము చేయుచు   నిత్యము నిన్ను కొనియాడెదను ॥ఆరాధించెద॥

5. దుర్గంధముతో నిండిన నన్ను దయతో నీవు పిలిచితివి
ప్రేమతో పరమ విందునొసంగి  ఆనందింపగ జేసిన ప్రభువా ॥ఆరాధించెద॥

6. ప్రియముగ దాచిన అత్తరు భరణి పగులగొట్టి నిన్ను పూజింతు
నీ ప్రేమను నే నెన్నగ తరమా నా జీవితమున చాలిన ప్రభువా ॥ఆరాధించెద॥

7. పెద్దలు పరిశుద్ధులు ఘన దూతలు నీ సన్నిధిలో నిలచినను
లెక్కింపగ జాలని జనమందున  నను గుర్తింతువు నా ప్రియ ప్రభువా ॥ఆరాధించెద॥